
www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 31 జనవరి 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు




గర్భిణులకు సకాలంలో వైద్య పరీక్షలు

నెల్లూరు : గర్భం దాల్చిన ప్రతి మహిళ పేరును వైద్య ఆరోగ్య శాఖ రికార్డుల్లో నమోదు చేయాలని, అదే సమయంలో సకాలంలో వారందరికీ వైద్యపరీక్షలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎం.పెంచలయ్య సిబ్బందికి సూచించారు. మంగళవారం నగరంలోని డిఎంఅండ్ హెచ్‌ఒ కార్యాలయంలో 'మాతా శిశు మరణాల సబ్‌కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. డిఎంఅండ్‌హెచ్‌ఒ డాక్టరు ఎం. పెంచలయ్య అధ్యక్షత వహించారు. ఇటీవల జిల్లాలో సంభవించిన మాతృ, శిశు మరణాలపై ఎండిఆర్ అండ్ సిడిఆర్ కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. గర్భిణుల వైద్యసేవలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డాక్టరు గీతాలక్ష్మి, ఐవి రామచంద్రరావు, డాక్టర్ ఖాదర్‌వల్లి, డాక్టరు సెలినాకుమారి, డాక్టరు సింధుజ, బ్లడ్ బ్యాంకు డాక్టరు ఉమాదేవి, అనస్థీషియా వైద్యులు డాక్టరు బి.శ్రీనివాసరావు, మంజులమ్మ ఉన్నారు.


సమీక్షిస్తున్న డిఎంహెచ్‌ఒ

టిడిపికి జనసేన గుబులు..!

నగరంలో రెండు పార్టీలు విస్తృత ప్రచారం - టిడిపి నేతల అసహనం

తెలుగుదేశం పార్టీకి జనసేన గుబులు పట్టుకుంటుంది. పొత్తుల్లో భాగంగా జనసేన పార్టీ నేతలకు టిడిపి నేతలు అడిగినదానికి పోతున్నారు. ఇదే సమయంలో భాగమైన జనసేన నేతలు టిడిపి నేతలను ముప్పతిప్పలు పెడుతున్నారు. ఎక్కడ పొత్తు చెడిపోతుందోనని భయం, అధినేత చివాట్లు పెడతారనే సర్దుకుపోతున్నట్లు తెలుస్తోంది. టిడిపి లక్షల రూపాయలు ఖర్చుపెట్టి నిర్వహిస్తున్న రా కదలిరా సభల్లో జనసేన జిల్లా అధ్యక్షులు మను క్రాంత్‌రెడ్డి పాల్గొంటున్నారు. సందట్లో సడేమియా అన్నట్లు చిన్న చితకా నేతలంతా వేదికలు ఎక్కడం, అంతా హవా ప్రదర్శించడం కూడా టిడిపి నేతలకు ఇబ్బందులకు గురిచేస్తుందని తెలుస్తోంది. టిడిపి సభల్లో జనసేన నేతల హడావుడితో సీనియర్ నేతలు ప్రేక్షక పాత్రకే పరిమితం అవుతున్నారు. నెల్లూరు నగరం తోపాటు పలు నియోజకవర్గాల్లో టిడిపికి దీటుగా తాము పోటీలో ఉన్నామంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. టిడిపి నేతలకు జనసేన గుబులు పట్టుకున్నట్లు కనిపిస్తోంది.


నారాయణను గెలిపించాలని ఆయన కుమార్తె ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :నిన్న మొన్నటి వరకు ఉత్సుమీదున్న టిడిపి నేతలు డీలా పడుతున్నట్లు కనిపిస్తోంది.ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు తమకు అనుకూలంగా మారుతాయని, పార్టీ విజయం సునాయాసనంగా ఉంటుందని భావించిన నేతలు అభ్యర్థుల విషయం కావడంతో ఎవరికి వారే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. టిడిపి నేతలు టికెట్టు కోసం గట్టి పోటీపడుతున్నారు. ఇదే సమయంలో తాము ఉన్నామంటూ జనసేన నేతలు ముందుకొస్తున్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన పొత్తుదాదాపు ఖరారైనట్లు కనిపిస్తోంది. టిడిపి నుంచి ఎక్కువ మంది పోటీకి సిద్ధపడుతున్నారు. టికెట్ నాకంటే నాకంటు ప్రచారం చేసుకుంటున్నారు. పొత్తుల వ్యవహారంలో ఎవరికి సీటు వస్తుందో తెలియని పరిస్థితులు నెలకొన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారు. పొత్తుల్లో భాగంగా తమకు ఒక టికెట్ ఇవ్వాలని జనసేన నేతలు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. 2009 ఎన్నికల సమయంలో నెల్లూరు నగరం నుంచి పిఆర్‌పి అభ్యర్థిగా ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి విజయం సాధించారు. ఈ నేపథ్యంలో నగరంలో తమకు మంచి పట్టుందని ఆపార్టీ నేతల వాదన. టిడిపి నుంచి మాజీ మంత్రి పి.నారాయణ అభ్యర్థిత్వం దాదాపు ఖరారైనట్లు సమాచారం. కుటుంబ సభ్యులతోపాటు , నారాయణ విస్తృతంగా తిరుగుతున్నారు. జనసేన జిల్లా అధ్యక్షులు మను క్రాంత్‌రెడ్డి కొందరి యువకులకు కరపత్రాలు ఇచ్చి వీధివీధి తిప్పుతున్నారు. జనసేను ఆదరించాలని ప్రచారం చేస్తున్నారు. మంగళవారం మను క్రాంత్‌రెడ్డి గాంధీబొమ్మ, కలెక్టరేట్ తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. నారాయణ కుమార్తెలు నగరంలో పలుచోట్ల ప్రచారం చేశారు. 2014 ఎన్నికల తరువాత నెల్లూరు నగరంలో అభివృద్ధికి నారాయణ కృషిచేశారని చెబుతున్నా ఇప్పుడు ఆయనతోపాటు తిరుగుతోన్న కొందరి నేతల పనితీరు వల్ల నారాయణకు ఇబ్బందుల తప్పేలా కనిపించడం లేదని ఆపార్టీ నేతలంటున్నారు. ఇటీవల నగరంలోని వేణుగోపాలస్వామి డిగ్రీ కళాశాలలో జరిగిన రా కదలిరా సభ నిర్వహణకు నారాయణ కీలకపాత్ర వహించారు. గతంలో టిడిపి సభల నిర్వాహణ, పక్కావ్యూహంతో, జరిగేవి. ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, మీడియాకు ఏర్పాట్లు విషయంలోనూ టీమ్‌గా పనిచేసేవారు. ఇటీవల జరిగిన రా కదలిరా సభలో నారాయణకు చెందిన కొందరు వ్యక్తుల పనితీరుతో స్థానిక నేతలు, ప్రజలు, మీడియాతోపాటు, చంద్రబాబు సెక్యూరిటీ సిబ్బంది కూడా ఇబ్బందులు పడ్డారు. రా కదలిరా సభలో టిడిపి, జనసేననేతలు పాల్గొన్నారు. టిడిపి నేతలు నిర్వహించిన ఈ సభకు జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ రెడ్డి హాజరై సంఘీభావం తెలపడంతోపాటు, మాట్లాడారు. జనసేన చోటా నేతలంతా వేదిక ఎక్కి, సీట్లు ఆక్రమించడంతో టిడిపి నేతలు కుర్చోవడానికి సీట్లు లేక ఇబ్బందులు పడ్డారు. ఎన్నికల సీజన్ కావడంతో టిడిపి నేతలు భారీగా వేదికపై ప్రత్యక్షమయ్యారు. ఇదే సమయంలో జనసేన నేతలు పోటీపడి రావడం, టిడిపి నేతలకన్నా వారికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడంతో కొందరు నేతలు కినుక వహించినట్లు తెలిసింది. పొత్తులు ఎక్కడ దెబ్బతింటాయోనని జనసేన చోటా. పేట నేతలకు కూడా టిడిపి సీనియర్ నేతలు వంగివంగి దండాలు పెట్టాల్సి వస్తుందని, కొందరు నేతలు వాపోతున్నట్లు తెలుస్తోంది. టిడిపి, జనసేన పొత్తు విషయం ఎలా ఉన్నా అధినేత ఆదేశాలు, స్థానిక జనసేన నేతల తీరుతో టిడిపిలో గుబులు పట్టుకుంది. ఈ పొత్తు ఎలా సాగుతుందో చూడాలి.


తమను ఆదరించాలని నగరంలో ప్రచారం చేస్తున్న జనసేన నేత మనుక్రాంత్‌రెడ్డి



రోడ్డు భద్రతపై అవగాహన

ప్రజాశక్తి -కందుకూరు
35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యాసంస్థల బస్సు డ్రైవర్లకు, హెల్పర్స్‌కు రహదారి భద్రతపై అవగాహన సదస్సు జరిగింది. నక్షత్ర జూనియర్ కళాశాలలో నిర్వహించారు. కందుకూరు మోటారు వాహనాల తనిఖీ అధికారి షేక్ మహమ్మద్ రఫీ స్కూల్ బస్సు డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిం చాలని సూచించారు. బస్సులకు సంబంధించిన సరైన ధ్రువపత్రాలతో స్కూల్ బస్సు నడిపే డ్రైవర్స్ డ్రైవింగ్ లైసెన్స్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమమంలో కళాశాల యాజమాన్య డైరెక్టర్ పోకా శ్రీనివాసులు , కళాశాల ప్రిన్సిపాల్ ఒంగోలు జార్జ్, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ విస్తృత ప్రచారం

ప్రజాశక్తి -పొదలకూరు : రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తోందని మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని రాంనగర్ గేట్ సెంటర్ నుంచి పంచాయతీ బస్టాండ్ వరకు డోర్ టు డోర్ తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తూ స్థానిక నాయ ుకులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ బస్టాండు ఆవరణంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి బలంగా వీస్తుందన్నారు. సిఎం జగన్ తాడేపల్లి వదిలి బెంగ ళూరులోని తన నివాసానికి వెళ్లే రోజులు అతి దగ్గరలో ఉన్నాయన్నారు. చంద్ర బాబు నాయుడు దుగరాజపట్నం ఓడరేవు, విశాఖ ఉక్కు, నడికుడి టూ కాళహస్తి రైల్వే లైను వంటి అంశాలను గాలికొదిలేశారన్నారు. కాంగ్రెస్ సర్వేపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పూల చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు చెంచు విజయ్ బాబు ఉన్నారు.



మున్సిపల్ కార్మికుల నిరసన


నిరసన చేస్తున్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి-నెల్లూరు
తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మునిసిపల్ కార్మికులు సమ్మె బాటపట్టిన సమయంలో ప్రభుత్వం నిర్వహించిన చర్చల్లో మంత్రుల బందం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, తక్షణమే అందుకు సంబంధించిన జిఒలను విడుదల చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. మంగళవారం ఆ యూనియన్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు నిరసన చేపట్టారు. కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగంలోని కార్మికులకు నైపుణ్యం, అర్ధ నైపుణ్యం జీతాలను సర్టిఫికెట్లతో సంబంధం లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో కార్పోరేషన్ ఎదుట నిరసన, ధర్నా చేపట్టారు. అనంతరం నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మరమ్మత్‌కు వినతిపత్రం సమర్పించారు. యూనియన్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ మునిసిపల్ కార్మికుల పట్ల వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి విడనాడాలన్నారు. నగరపాలక సంస్థలో చట్ట ప్రకారం అమలు చేయాల్సిన పండుగ సెలవులు, కార్మికులందరికీ బ్యాంకు రుణాలు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని, చనిపోయిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా అందజేయ డంతోపాటు, వారి వారసులకు ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె జరిగిన సందర్భంలో మంత్రుల బందం కార్మిక సంఘాలతో చర్చించి పలు సమస్యలపై పరిష్కరిస్తానని హామీలు ఇచ్చిన తరువాతనే సమ్మె విరమించారన్నారు. సమ్మె విరమించి 20 రోజులు పూర్తవుతున్నా, ఇంతవరకు ఇచ్చిన హామీల అమలు కోసం జిఒలు జారీ చేయకపోవడం సరికాదన్నారు. మున్సిపల్ కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణి విడనాడకపోతే, ఇచ్చిన హామీల ప్రకారం తక్షణమే జీవోలు విడుదల చేయకపోతే పోరాటం మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు. మున్సిపల్ కార్మికులు అధిక వడ్డీలతో,అప్పల తో సతమతమ వుతున్నారని ప్రభుత్వ బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి వారికి ఉపశమనం కలిగించాలని కోరారు. చని పోయిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా, వారి వారసులకు ఉద్యోగాలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు సునీల్ కుమార్, ఎం.అశోక్, కామాక్షమ్మ, భాగ్యమ్మ, కొండమ్మ,లోకేష్,భారతి,ఎం శ్రీనివాసులు,బాలు,కష్ణ,ముని మోహన్ బాబు, మహేష్, దయాకర్,మరియన్న పాల్గొన్నారు.

విద్యలో రాణించాలి

ప్రజాశక్తి -కందుకూరు :వత్తి విద్య శిక్షణలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు విద్యుత్ సబ్ స్టేషన్ ఎఇఇ రాజ్ కుమార్ విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించారు. మంగళవారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విద్యార్థులకు విద్యుత్ వినియోగంపై అవగాహన కార్యక్ర మాన్ని వత్తివిద్యా ఉపాధ్యాయులు ప్రతాపరెడ్డి నిర్వహించారు. రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ సరఫరా అయ్యే పరికరాలతో పాటు వివిధ రకాల పరికరాల గురించి వివరించారు. ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి మాట్లాడారు.

అదాని కృష్ణపట్నం పోర్టుకు అవార్డు

ప్రజాశక్తి -ముత్తుకూరు :అదాని కష్ణపట్నం పోర్టు అంతర్జాతీయ వాణిజ్య సేవలకు కస్టడీయల్ కేటగిరీలో అవార్డు, సర్టిఫికెట్ పొందింది. కస్టమ్స్ కమిషనర్ సిహెచ్ వెంకయ్య చౌదరి (ఐ ఆర్ ఎస్) కాకినాడలో నిర్వహించిన అంతర్జాతీయ కస్టమ్స్ దినోత్సవంలో భాగంగా అధాని కష్ణపట్నం పోర్టు కస్టమ్స్ మేనేజర్ భాను ప్రకాష్ కు అవార్డు తోపాటు సర్టిఫికెట్ను అందజేశారు. మంగళవారం అదాని కష్ణపట్నం పోర్టు సిఇఒ జి జె రావు మాట్లాడుతూ అదాని కష్ట పట్నం పోర్టుకు అంతర్జాతీయ వాణిజ్య సేవలకు గుర్తించి అవార్డును అందించడం ఎంతో ఆనందాన్ని కలిగి చిందన్నారు. ముఖ్యంగా ఖాతాదారులకు, కస్టమ్స్ ఉద్యోగులను ఈ సందర్భంగా అభినందించారు. అదాని కష్ణపట్నం పోర్టులో అధికత ఆర్థిక ఆపరేటర్స్ సర్టిఫైడ్ పోర్టు, అదనపు కమిషనర్ నేతత్వంలో కస్టమ్స్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదాని కష్ణపట్నం పోర్టులో ఎలక్ట్రానిక్ డేటా ఇంటర్ చేంజ్ డేటా కలిగి ఉండడం వల్ల వేగంగా మరి త్వరితగతిన కస్టమ్స్ క్లియరెన్స్ తో పాటు త్వరితగతిన కంటైనర్ క్లియరెన్స్ పోర్టు కలిగి ఉందని ఇటువంటి సేవలను అందించడంలో అదాని కష్ట పట్నం పోర్ట్ ముందుంటుందని తెలిపారు. ఈ అవార్డు రావడం పట్ల ఆదాని కష్ణపట్నం పోరుకు మరింత బాధ్యత పెరిగిందని ఆయన పేర్కొన్నారు.



ముగిసిన శిక్షణ తరగతులు

ప్రజాశక్తి -నెల్లూరు :నగరంలోని రోటరీ క్లబ్ భవనలో జిల్లా స్థాయిలోని వివిధ యాజమాన్య పాఠశాలలలో పనిచేస్తున్న వంద మంది ఉపాధ్యాయులకు రెండు రోజుల పాటు ఉద్యోగిక మార్గదర్శకత్వం (కెరీర్ గైడెన్స్) మీద నిర్వహించిన శిక్షణా ముగిసినట్లు కోర్సు డైరెక్టర్ జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.యస్.గంగా భవాని తెలిపారు. శిక్షణా కార్యక్ర మాన్ని రాష్ట్ర పరిశీలకులుగా సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ (జె.డి) స్టేట్ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (శామో) విజయభాస్కర్ సందర్శించారు.శిక్షకులు గా రాక్వెల్ ష్రాఫ్ (సి.ఇ.ఓ,గ్లోబల్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్,మెల్ బోర్న్ యూని వర్సిటీ),డాక్టర్ కె.శారదా కుమారి (అసిస్టెంట్ ప్రొఫెసర్,సమగ్ర శిక్ష,విజయవాడ), అనూష కామిరెడ్డి (సమన్వయకర్త),యస్.వి మంజునాథ్ (రిసోర్స్ పర్సన్), ప్రభుత్వ డైట్,పల్లిపాడు ఉపన్యాసకులు కె.విజయచంద్ర (పాయింటర్) పాల్గొన్నారు.

బిటిఎ నిరసన

ప్రజాశక్తి - నెల్లూరు : దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ బిటిఎ జిల్లా శాఖ కలెక్టరేట్ వద్ద ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మణి సుబ్బు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పల్లం వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరంకుశ విధానాలు అవలంభిస్తూ ఉపాధ్యాయుల ఉద్యోగుల ప్రయోజనాలను గాలికి వదిలేసిందని ఎండకట్టారు. రాష్ట్ర కోశాధికారి పి ఆది నారాయణ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం బిటిఏ చేపట్టిన మూడు దశల పోరాటాన్ని సంపూర్ణంగా విజయవంతం చేయాలని, ఫిబ్రవరి 5వ తేదీ విజయవాడలో జరిగే మహా ధర్నా కార్యక్రమానికి జిల్లా నుండి వందలాదిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. బిటిఏ వ్యవస్థాపకులు నూకలపాటి రమణయ్య మాట్లాడుతూ పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవాలని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు పి లక్ష్మయ్య, రాష్ట్ర కార్యదర్శులు ఎద్దు బ్రహ్మయ్య, ఊట్ల రఘు, తిరుపతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్, జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నయ్య జిల్లా నాయకులు నెల్లూరు సిటీ ప్రధాన కార్యదర్శి తలారి మల్లికార్జున, విజయ్ డానియల్, రవీంద్రనాథ్, రాంబాబు, నరసింహులు, శివ నాగులు, నరసింహ, బాబు, చంద్ర మౌళి రవి, నరసింహులు, కష్ణ ప్రసాద్, చెన్నకేశవ పాల్గొన్నారు.

నరేంద్రబాబుకు సన్మానం

ప్రజాశక్తి -నెల్లూరు : స్థానిక కెఎన్ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న గుండాల నరేంద్ర బాబుకు సన్మానం జరిగింది. మంగళవారం స్థానిక బి. వి. నగర్ కురుగంటి నారాయణమ్మ నగర పాలక ప్రాథమిక పాఠశాలలో ఆ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అధ్యక్షతన నరేంద్ర బాబుకు అభినందన కార్యరకమం నిర్వహించారు. వారిని సత్కరించి వారి విశిష్ట సేవలను కొనియాడారు. తొలుత అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలుగా మన దేశానికి స్వాతంత్ర్యం సాధించిన గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉపాధ్యాయులు రంగబాబు, రమణయ్య, సావిత్రి, అనురాధ,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి -నెల్లూరు : కార్మిక రంగంపై కేంద్ర ప్రభుత్వ విధానాల్ని వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త రవాణా రంగ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు టి వివి ప్రసాద్, జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం రాజా పిలుపునిచ్చారు. మంగళవారం జేమ్స్ గార్డెన్ ప్రాంతం లోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన ఇందుకూరుపేట ఆటో స్టాండ్ సమావేశంలో వారు మాట్లాడారు. భారత్ న్యాయ సంహిత చట్టం106(1)(2) ప్రకారం రవాణా రంగ కార్మికులను పదేళ్లపాటు జైలు శిక్ష విధించడానికి అధిక మొత్తంలో జరిమానాలు విధిం చడానికి కేంద్ర ప్రభుత్వం చట్టం తెచ్చిం దన్నారు. ఈ చట్టం అమలు చేస్తే రవాణా రంగ కార్మికుల మేడకు ఉరితాడుగా మారు తుం దన్నారు. ప్రమాదవ శాత్తు జరిగిన సంఘటనలకు సైతం డ్రైవర్లని ఈ జీవిత ఖైదుగా మార్చే ఇటువంటి చట్టాల్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ వినాశకర విధానాలకి రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సైతం వంత పాడడం సిగ్గుచేటని కేంద్ర ప్రభుత్వం తీసుకొని వస్తున్న ఈ చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఫిబ్రవరి 16న జరుగు దేశవ్యాప్త రవాణా రంగ కార్మికులలో ఆటో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఆటో కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు మురళి, ఇందుకూరుపేట మండల గౌరవ అధ్యక్షులు చాంద్ బాషా, ఇందు కూరుపేట ఆర్చ్యార్ స్టాండ్ అధ్యక్ష కార్యదర్శులు దయాసాగర్, వాసు ,కోశాధికారి మనోహర్, సిపిఎం పార్టీ ఇందుకూరుపేట మండల కార్యదర్శి కోటేశ్వరరావు, తోటపల్లి గూడూరు ఆటో యూనియన్ నేత పరశు రామయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్

టివిఎస్ సుందరం కంపెనీలో

'ప్రకాశం' విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి -కందుకూరు
ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం టివిఎస్ సుందరం ఫాస్ట్నర్స్ లిమిటెడ్ కంపెనీ మెకానికల్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు క్యాంపస్ డ్రైవ్ నిర్వహించింది. 20 మంది విద్యార్థులు ఉద్యోగ అర్హతను సాధించి ఆఫర్ లెటర్స్ అందుకున్నారని కళాశాల టెక్నికల్ డైరెక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ ప్రకటించారు. ప్రత్యేకంగా మెకానికల్ విద్యా ర్థులకు ఉద్యోగ అవకాశాలను కల్పించే ఉద్దేశంతో డ్రైవ్ ను నిర్వహిం చినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు సుందరం కంపెనీ 2.5 లక్షల ప్యాకేజీతో ఫిబ్రవరి మాసం నుంచి ఇంటర్న్‌షిప్ మరియు ఉద్యోగ అవకాశాన్ని చెన్నై లొకేషన్ లో కల్పించిందని మెకానికల్ డిపార్ట్మెంట్ హెచ్ఒడి డాక్టర్ పున్నారావు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు కళా శాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ రవి కుమార్, వైస్ ప్రిన్సిపాల్ వరపర్ల హరిబాబు, అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.



కుష్టు వ్యాధి నివారణపై అవగాహన

ప్రజాశక్తి -కందుకూరు
మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం మాచవరం గ్రామ పంచాయతీ ఆఫీస్‌లో స్పర్శ అవగాహన కార్యక్రమం కందుకూరు ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం ప్రియం వద ప్రారంభించారు. మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ సభలు నిర్వహించాలని తెలిపారు. మాచవరం ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ ఎస్. డి. జువేరియా భాను ,డాక్టర్ సిహెచ్ రాకేష్ డి.పి.ఎం ఒకె వెంకటేశ్వరరావు ఎం పి హెచ్ ఇఒ షేక్ ఆరిఫుల్లా హెల్త్ సూపర్వైజర్లు ఎం శ్రీనివాసరావు ఎన్. వి. సుశీల ఎఎన్ఎం మంజుల పాల్గొన్నారు.

గుడ్లూరు : గుడ్లూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు కుష్టు వ్యాధి లక్షణాలు, నివారణ పై ఓయ్ జాతకారి డాక్టర్ మారుతీ రావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జనవరి 30 నుంచి ఫిబ్రవరి 15వ తారీకు వరకు కుష్టి వ్యాధి నివారణపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. హెచ్ఎం రామ్మోహన్‌రావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

'బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ'

పొదలకూరు :మంత్రి కాకాణి మండలంలో మొదటి పంటకే సాగునీరు ఇవ్వకుండా 12 వేల ఎకరాలకు సంబంధించిన రైతులకు కన్నీళ్లు తెప్పిస్తున్నాడని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం మండలంలోని దేగపూడిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. మండల టిడిపి అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, టిడిపి నాయకులు మల్లికార్జున్ నాయుడు, సురేష్ రెడ్డి ,పులిపాటి వెంకటరత్నం నాయుడు, అక్కెంసుధాకర్ రెడ్డి,వి. రాజశేఖర్ రెడ్డి ,హనుమారెడ్డి గంటా మల్లికార్జున్ యాదవ్, బొట్రగుంట వెంకటేష్ ,పుచ్చకాయల గోపాల్ నాయుడు, శీనయ్య నాయుడు, అనిల్ కుమార్ యాదవ్, రాఘవేంద్ర ,శీను పరంధామరాజు, జనసేన నాయకులు పాల్గొన్నారు.




చెక్కును ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

'ఆసరా' చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :నాలుగో ఏడాది 'వైఎస్ఆర్' ఆసరా' చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళ వారం మండల కేంద్రంలో జరిగింది. వెలుగు సిబ్బంది నిర్వహించిన ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథులుగా ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నాలుగో విడత ఆసరా కింద రూ. 6.62 కోట్లు మండలంలో మొత్తం పొదుపు గ్రూపులకు ఆసరా కింద మహిళల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణం కనిపిస్తోందన్నారు. జెడ్‌పిటిసి ఇంటూరి భారతి మాట్లాడుతూ ఇచ్చిన హామీల న్నింటినీ నిబద్ధతగా అమలు చేసిన ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డికి దక్కు తుం దన్నారు. 45 ఏళ్లఉన్న మహిళలకు 18,500 ఇస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఎంపిపి పొనుగోటి మౌనిక ఎంపిటిసి చింతలపూడి రవీంద్ర, ఎంపిటిసి యానాది మండల అధ్యక్షులు పరిటాల విరా స్వామి, ఎ వెంకటేశ్వర్లు, సర్పంచ్ సతీష్ డేగ వెంకటేశ్వర్లు ఉన్నారు.



జాతిపితకు ఘన నివాళి

ప్రజాశక్తి -కందుకూరు :కందుకూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎం శ్రీను, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు మోదడుగు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతి నిధి షేక్ రఫీ, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్య నిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, వడ్డెళ్ళ రవిచంద్ర ఉన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీకి ఘన నివాళి అర్పించారు. కందుకూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పబ్బిశెట్టి శివ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ 76వ వర్ధంతి సందర్భంగా సబ్ కలెక్టర్ వారి కార్యాలయ ఆవరణంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. జిల్లా ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పబ్బిశెట్టి శివ, ప్రధాన కార్యదర్శి కోట నరసింహం, జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ మోదడుగు వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య నాయకులు మోదడుగు నరసింహం,తుమ్మపూడి సుబ్బయ్య ఉన్నారు.

'పారాబత్తిన' మృతి తీరని లోటు

ప్రజాశక్తి -కందుకూరు
కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని తూర్పు వడ్డి పాలెం సచివాలయం క్లస్టర్ 5 గృహ సారధి పారాబత్తిన మాధవరావు మతిచెందారు. ఆయన మృతికి వైసిపికి తీరని లోటని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి తెలిపారు. పారాబత్తిన మాధవరావు మృతికి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఇంకా పారాబత్తిన మాధవరావు మృతిపట్ల జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ సంతాపం తెలిపారు. మాధవరావు భౌతికకాయాన్ని సచివాలయం కన్వీనర్లు పిడికిటి శంకర్, వైసిపి సీనియర్ నాయకులు పాశం కొండయ్య తదితరులు సందర్శించి నివాళి అర్పించారు.

ఘాట్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలి



ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి నుండి బండగానిపల్లి ఘాట్ రోడ్డును పూర్తి చేయాలని నియోజకవర్గ మేకపాటి రాజగోపాల్ రెడ్డికి ఎంపిటిసి కాకు విజయ, రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య కోరారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ కొండ కింద పల్లెలు 16 గ్రామాలు 30 వేల జనాభా ఉన్నారని ఎటువంటి ఆరోగ్య సమస్య వచ్చిన ఆ రోడ్డు లేకపోవడంతో నరకయాతన పడాల్సి వస్తుందన్నారు. స్వాతంత్య్రం వచ్చి 75 సంవత్సరాలైనా మారుమూల గ్రామాలకు ఇప్పటికీ రవాణా సౌకర్యం కల్పించకపోవడం బాధాకరమన్నారు. ఈ ప్రాంత ప్రజలకు పై ప్రభుత్వాలు పాలకులు ఏ పార్టీ ఉన్నదో అర్థమవుతుందన్నారు. ఆ మార్గంలో వెళ్లే కాళ్ల చేతులు విరిగిన వారిని పట్టించుకునేందుకు నాధుడే కరువయ్యారన్నారు. ఇప్పటికైనా మేకపాటి కుటుంబంగా నియోజకవర్గ సమన్వయకర్త పూర్తి చేయాలని వారు కోరారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-సీతారామపురం : ఆర్థిక మోసాలకు పాల్పడే సైబర్ నేరాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ పి.అనూష పేర్కొన్నారు. మంగళవారం సీతారామపురంలోని హరిజనవాడలో ప్రజలకు సైబర్ నేరాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టెక్నాలజీని ఉపయోగించుకుని ఆన్‌లైన్ ద్వారా అమాయకులైన ప్రజల నుండి నగదును దోచుకునే వారు ఎక్కువయ్యారని, గుర్తు తెలియని నెంబర్ నుండి ఫోన్‌లు వచ్చి ఏటిఎం బ్యాంక్ లోన్ గురించి అడిగితే వివరాలు చెప్పకుండా పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. అదేవిధంగా ఏమైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా వెంటనే తెలపాలన్నారు. లా అండ్ ఆర్డర్ పరిరక్షణకు సహకరించాలని ఆమె కోరారు.



మాట్లాడుతున్న ఎస్ఐ అనూష

ప్రభుత్వ పాఠశాలలో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి-ఉదయగిరి : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం చోటు చేసుకొంది. మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల కేశవులు స్థానిక మండల విద్యాధికారి తోట శ్రీనివాసులు ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తుతెలియని ఆకతాయిలు పాఠశాల పాత స్టోర్ రూమ్‌కు నిప్పు పెట్టి ఉంటారని, దాని కారణంగా రూములో ఉన్న పాత పేపర్లు ఫర్నిచర్ ప్లాస్టిక్ డబ్బులు దగ్ధమయ్యాయన్నారు. మంటలను గమనించిన వార్డెన్ వీధిలోకి వెళ్లి కేకలు వేయడంతో స్థానికులు వచ్చి మంటలను అదుపు చేశారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు నమ్మొద్దు..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేటలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ స్వాముల వారి దర్గాలో గత 11నెలల నుండి పాలన వ్యవహారాలు చూస్తున్న రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్‌పై దర్గా అంటే గిట్టని కొందరు వ్యక్తులు అసత్య ప్రచారాలు చేస్తూ వీడియోలు పంపుతున్నారని, వాటిని భక్తులు ఎవరు నమ్మవద్దని దర్గా ఇఒ షేక్ మొహమ్మద్ హుస్సేన్ ప్రకటనలో తెలిపారు. గత 11నెలలుగా దర్గా పాలన వ్యవహారాలు చూస్తున్న వక్ఫ్‌బోర్డ్ దర్గాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ దర్గా రాబడిని పెంచుతూ అభివృద్ధి వైపు వెళ్తుండడంతో కొందరికి జీర్ణించుకోలేక జరగనివి జరిగినట్టు లేనిపోని అభియోగాలు మోపుతూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. ఇది ఏ మాత్రం పద్ధతి కాదన్నారు. అసత్య ప్రచారాలు చేసేవారు ఇప్పటికైనా మానుకోవాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ ఆదేశాలతో అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. భక్తులు తమకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన దర్గా ఇఒను సంప్రదించాలన్నారు. అలాగే భక్తులు గ్రామస్తుల దర్గా అభివృద్ధికి వక్ఫ్‌బోర్డ్ వారిని సహకరించాలన్నారు. దర్గా అభివృద్ధి కోసం గ్రామస్తుల భక్తుల ఎలాంటి సలహాలు సూచనలు అందించిన వాటిని స్వీకరిస్తామని ఇఒ తెలిపారు.

ఫుడ్ ప్రాసెసింగ్ ట్రేడ్‌పై అవగాహన

ప్రజాశక్తి-కోవూరు : ఒకేషనల్ విద్యార్థుల్లో ఫుడ్ ప్రాసెసింగ్ ట్రేడ్ పై మరింత అవగాహన కల్పించేందుకే ఇటువంటి వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందనిపాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి తెలిపారు. కోవూరులోని పచ్చి పాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు. మంగళవారం ఒకేషనల్ కోర్సుల్లో భాగంగా ఫుడ్ ప్రాసెసింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను. ఒకేషనల్ శిక్షకుడు నరేష్ సమీపంలోని బేకరీ యూనిట్లో కేక్ తయారీ జామ్ తయారీ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల్లో దాగిఉన్న అనేక నైపుణ్యాలను వెలికి తీసేందుకు దోహదపడుతుందన్నారు.

జాతీయస్థాయి క్రీడాపోటీలకు 'దీక్ష' ఎంపిక



ప్రజాశక్తి-కోవూరు : జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలకు కోవూరు మండలం, గుమ్మళ్ల దిబ్బ జిల్లాపరిషత్ స్కూల్‌కు చెందిన 8వ తరగతి బాలిక పులి గొండ్ల దీక్ష ఎంపిక పట్ల పలువురు అభినందలు వెల్లువెత్తినట్లు తెలిపారు, మంగళవారం స్కూల్లో అభినందన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా దేవి మాట్లాడుతూ తమ పాఠశాల పిఇటి అజయ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ మధుసూదన్ రావులు చొరవతో బాలికలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి క్రీడల్లో తీర్చి దిద్దడం పట్ల దీక్ష జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారని ఇందిరా అన్నారు, గుంటూరులోని వేమన జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన క్రీడల్లో అంతర్ జిల్లా స్కూల్ గేమ్స్ పోటీలలో అండర్ 14విభాగంలో దీక్ష అత్యంత ప్రతిభ కనుపరిచి రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపిక కావడం జరిగింది అని పీడీ అన్నారు, గ్రామానికే కాకుండా జిల్లాకు కూడా గుర్తింపు తెచ్చిన దీక్షకు వెల్లు వెత్తిన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'ఆసరా' సభను విజయవంతం చేయాలి



ప్రజాశక్తి-సీతారామపురం : పేద మహిళలకు ఆర్థికంగా భరోసానిచ్చే వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమానికి సంబంధించిన సభను విజయవంతం చేయాలని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి సీతారామపురం వైసిపి సీనియర్ నాయకుడు పి.సి.అల్లూరు రాజుకు సూచించారు. మంగళవారం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అల్లూరురాజు మాట్లాడుతూ పేద మహిళల ఉన్నతికి వైఎస్ఆర్ ఆసరా ఎంతగానో ఉపయోగపడుతుందని అటువంటి కార్యక్రమం బుధవారం సీతారామపురంలో జరుగుతుందన్నారు. కావున మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

లాడ్జీలో వ్యక్తి ఆత్మహత్య



ప్రజాశక్తి-ఉదయగిరి : పట్టణంలోని ఓ లాడ్జీలో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. రాజంపేట మండలం కమ్మలకుంట గ్రామానికి చెందిన సి.వెంకటేష్ 23 లాడ్జీలో బెడ్ షీట్‌తో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని సిఐ గిరిబాబు తెలిపారు. మర్రిపాడు మండలం రామానాయుడు పల్లి గ్రామానికి చెందిన మేస్త్రీ రమణయ్యతో కలిసి తెలంగాణ బేల్దారి పనికి వెళ్లేందుకు లాడ్జీలో రూమ్ తీసుకొని ఉన్నారని తెలిపారు. మృతదేహానికి శవపరీక్ష నిర్వహించేందుకు స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు సిఐ తెలిపారు.

వరుస దొంగతనాలు..

- ఆందోళనలో ప్రజలు

ప్రజాశక్తి మర్రిపాడు : మర్రిపాడు మండలంలో వరుస దొంగతనాలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల చినమాచనూరులో గుర్తుతెలియని దుండగులు ఓ వెల్డింగ్ షాపు తాళాలు పగులగొట్టి మిషన్లు, నగదును తీసుకెళ్లగా, నాగరాజుపాడులో ఆలయంలో తాళాలు పగులగొట్టి దొంగతనానికి యత్నించగా, డిసిపల్లిలోని ఓ షాపులో దొంగతనం జరిగింది. తాజాగా సోమవారం రాత్రి ఇర్లపాడు ప్రాథమికోన్నత పాఠశాల తాళాలు పగులగొట్టి స్మార్ట్ టివి, ఆరు సీలింగ్ ఫ్యాన్లను ఎత్తుకెళ్లారు. వరుస దొంగతనాలు పోలీసులకు సవాల్‌గా మారింది. ఉపాధ్యాయులు పోలీసులకు సమాచారం అందించగా ఎఎస్ఐ సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మాట నిలబెట్టుకున్న సిఎం జగన్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర చరిత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి వైఎస్ఆర్ ఆసరా ద్వారా నగదును నాలుగు విడతలు విజయవంతంగా విడుదల చేసి మహిళలకు ఇచ్చిన ప్రధాన హామీని సంపూర్ణంగా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో జరిగిన వైఎస్ఆర్ ఆసరా సంబరాల్లో ఎంఎల్ఎ విక్రమ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆసరా సంబరాలకు హాజరైన ఎంఎల్ఎ మేకపాటికి ప్రజా ప్రతినిధులు, నాయకులు, మెప్మా సిబ్బంది, పొదుపు మహిళలు కోలాట నృత్యాలతో, పార్టీ పాటలతో ఘన స్వాగతం పలుకుతూ సభావేదిక వద్దకు తీసుకెళ్ళారు. సభావేదిక వద్ద ఏర్పాటుచేసిన గాంధీ చిత్రపటానికి ఆయన వర్ధంతిని పురస్కరించుకుని జ్యోతి ప్రజ్వలన అనంతరం ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఎంఎల్ఎ మేకపాటి మహిళలనుద్దేశించి మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వం 20శాతం పొదుపు మహిళలు రుణాలు తీసుకోలేక గ్రూపులు పూర్తిగా ఆపేశారని తెలిపారు. అది చూసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆసరా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. మళ్లీ వాటిని పునరుద్ధరించి రుణం కట్టనేని వారికి నాలుగు విడతలుగా ఇస్తామని ఆ రోజు మాటిచ్చారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాసంక్షేమం, అభివృద్ధి కోసం నిత్యం శ్రమిస్తున్నారని, ప్రతిపక్ష పార్టీలు జగనన్న మీద యుద్ధం చేస్తుంటే, జగనన్న పేదలకోసం యుద్ధం చేస్తూ ప్రతి ఇంటికి ఆర్థికంగా అభివృద్ధి చేస్తున్నారని, అలాంటి ముఖ్యమంత్రిని ప్రజలందరూ నడవాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమంలో పాలు పంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, జగనన్న అందచేస్తున్న సంక్షేమాన్ని చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు ఎన్నో ఆరోపణలు చేశారని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమాన్ని చూసేందుకే చంద్రబాబు లోకేష్‌ను పాదయాత్రకు పంపించారన్నారు. లోకేష్ తన పాదయాత్ర ఆత్మకూరు నియోజకవర్గానికి కూడా వచ్చిందని, ఆ పాదయాత్ర ఫలితంగా నియోజకవర్గంలో ఆరు నెలల పాటు వర్షాలు కురవక రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. పాదయాత్ర అనంతరం జగనన్న సంక్షేమాన్ని చూసి ఇంకా మనం కొత్తగా చేయాల్సిందేమీ లేదంటూ వాళ్లకు వాళ్లే అనుకుని జగనన్న సంక్షేమాన్ని చూసి అదే మేనిఫెస్టోను కాపీ కొట్టి ప్రజల ముందుకు వచ్చారన్నారు. గతంలో ఇచ్చిన హామీలు ఏ విధంగా అమలు చేశారో ప్రజలందరూ చూశారని, మళ్లీ కాపీ మేనిఫెస్టోతో ప్రజల ముందుకు వస్తారని, అలాంటి వారికి సరైన బుద్ధి చెప్పాలన్నారు. సంక్షేమాన్ని చేతల్లో చేసి చూపించి అవినీతికి తావులేకుండా పాలన అందించిన జగనన్న వెంటే నడవాలని ప్రజలు సిద్ధంగా ఉండాలని, సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగించే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్, షేక్ సర్దార్, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, ఇందూరు వెంకటరమణా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరావు, కౌన్సిలర్లు సిహెచ్ కామాక్షయ్య నాయుడు, మహబూబ్ బాషా, తిరుపతమ్మ, రమాదేవి, తుమ్మల త్రివేణి, నోటి విజయ జ్యోతి, శివ కోటారెడ్డి, పొడమేకల పెంచలయ్య, వైసిపి నాయకులు నోటి వినయ్‌కుమార్ రెడ్డి, కొండ వెంకటేశ్వర్లు, సయ్యద్ జమీర్, ముజ్జు, మెప్మా సిఎం అంకయ్య, మాధవి పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

చదువుతోనే ఉన్నత శిఖరాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని, తద్వారా మంచి భవిష్యత్తు ఉంటుందని ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి వేణు విద్యార్థులకు సూచించారు. మంగళవారం నియోజకవర్గ స్థాయిలో ఎపి ప్రయివేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మనోహర్‌రెడ్డి మెమోరియల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్‌ను ఎన్ఎస్‌వి జూనియర్ కాలేజీలో నిర్వహించారు. ఈ పరీక్షకు ఆత్మకూరు డివిజన్‌లోని 13 ప్రయివేట్ హైస్కూల్స్ నుంచి 69మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్షలో ఎఎస్‌పేట ఠాగూర్ పాఠశాలకు చెందిన కె మోహన్ నరేంద్ర అనే విద్యార్థి 120 మార్కులకు గాను 114 మార్కులు సాధించి మొదటిస్థానంలో నిలిచాడు. ద్వితీయ స్థానంలో సంగం వికాస్ పాఠశాలకు చెందిన సిహెచ్ వంశీ అనే విద్యార్థి 109మార్కులు సాధించాడు. చేజర్ల లంబిని పాఠశాలకు చెందిన విద్యార్థి కె కృష్ణ కౌశిక్ అనే విద్యార్థి 114 మార్కులు సాధించారు. పై విద్యార్థులకు గౌరవ అతిథుల చేతుల మీదుగా ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి రూ.3వేలు నగదు బహుమతి షీల్డ్ మెడలు సర్టిఫికెట్ అందజేశారు. ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థికి రూ.2వేల నగదు బహుమతి షీల్డ్ మెడలు సర్టిఫికెట్ అందజేశారు. తృతీయ స్థానం సాధించిన విద్యార్థికి వెయ్యి రూపాయల నగదు బహుమతి షీల్డ్ మెడలు సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమం అపస్మా నియోజక వర్గ అధ్యక్షులు జి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. అతిథులుగా ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, ఎంఇఒలు షేక్ నజీర్ భాషా, చలపతి, సిఐ వేణు ఆత్మకూరు ట్రైనీ ఎస్ఐ బి. రాములు, ఎస్ ఎస్ వి కాలేజ్ ప్రిన్సిపాల్ అశోక్, అపస్మా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ వి రమణ రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బి భాస్కర్ రెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎన్ రామ్మోహన్ రెడ్డి, నియోజకవర్గం సెక్రెటరీ రమేష్, ట్రెజరర్ కోటేశ్వర్ రెడ్డి, జిల్లా ఈసీమెంబర్ వెంకట సుబ్బయ్యలు బహుమతులను ప్రదానం చేశారు.



మాట్లాడుతున్న సిఐ జి.వేణు

పేకాట స్థావరంపై దాడి

ప్రజాశక్తి-కోవూరు : ఇనమడుగు గ్రామ సమీపంలో మంగళవారం పేకాట స్థావరంపై సిఐ టీవీ శ్రీనివాసరావు, ఎస్ఐ రంగ నాథ్ గౌడ్ పర్యవేక్షణలో మెరుపు దాడి చేసి నిర్వహకులను అదుపులో తీసుకున్నారు 6మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న రూ.7,680, సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకుని కేసు విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఎఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది సునీల్, ప్రవీణ్ పాల్గొన్నారు.

వృద్ధురాలి హత్య

ప్రజాశక్తి-సంగం : వృద్ధురాలిని హత్యచేసి నగలు దొచుకెళ్లిన ఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల మేరకు.. సంగం మండలం తలుపూరుపాడు గ్రామంలో మస్తాన్, మస్తాన్‌బీ అనే వృద్ధ దంపతులు నివసిస్తున్నారు. వృద్ధుల వద్ద బంగారు నగలు ఉన్నాయని తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన అన్సర్ అనే వ్యక్తి ఎలాగైనా వాటిని కొట్టేయాలని పథకం పన్నాడు. శనివారం రాత్రి మస్తాన్‌కు పూటుగా మద్యం తాగించాడు. తరువాత అన్సర్ ఇంట్లోకి వెళ్లి మస్తాన్‌బీ నిద్రపోతుండగా ముఖంపైన దిండుతో నొక్కి, గొంతు నులిమి అతి దారుణంగా హత్య చేసి నగలు మొత్తం ఎత్తుకెళ్లిపోయాడు. ఈ ఘటన శనివారం జరిగింది. ఆదివారం మధ్యాహ్నం అయినా వృద్ధురాలు మస్తాన్ బి బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఇంట్లోకి వెళ్లి చూసేసరికి మస్తాన్‌బీ కిందపడి మృతి చెంది ఉంది. దాంతో వృద్ధురాలు మస్తాన్‌బీది సాధారణ మరణం అనుకొని కుటుంబ సభ్యులు ఆదివారం అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మంగళవారం కుటుంబ సభ్యులకు అన్సర్ పైన అనుమానం రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు పరారీలో ఉన్నాడు.

యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఎంఎల్ఎ

ఆత్మకూరు నియోజక వర్గంలోని ప్రతీ నిరుద్యోగికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని, ఇందుకోసం దశల వారీగా కార్యాచరణ రూపొందించుకుని ప్రణాళిక మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని, నిరుద్యోగ యువత తమకు కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఎంఎల్ఎ మేకపాటి సొంత నిధులతో ఆత్మకూరు నియోజకవర్గంలో గ్రూప్-2 ఉచిత కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న యువతకు మంగళవారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ఆసరా సంబరాల్లో వారికి మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యునిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి నియోజకవర్గంలో ప్రతీ గ్రామంలోని నిరుద్యోగ యువత ఎంతమంది ఉన్నారో వలంటీర్ల సహకారంతో వివరాలు సేకరించామన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనే లక్ష్యం చేసుకుని ఇప్పటివరకు జాబ్ మేళాలు ఏర్పాటు చేశామని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిరుద్యోగ యువత కోసం గ్రూప్-2 నోటిఫికేషన్ జారీ చేయడంతో వారిని ప్రోత్సహించే లక్ష్యంతో ఉచితంగా కోచింగ్, ప్రామాణిక మెటిరియల్ అందజేసినట్లు వివరించారు. యువత రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, వారికి తమ ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అంతేకాక నియోజకవర్గ యువత కోసం రానున్న రోజుల్లో సివిల్ సర్వీసెస్ కోచింగ్‌కు ప్రోత్సాహం అందిస్తామన్నారు. గుంటూరు టార్గెట్ ఐఎఎస్ అకాడమి వారు అత్యుత్తమ శిక్షణ అందజేస్తున్నారని, ఇక్కడ చదివిన వారిలో నూటికి 75శాతం మంది విజయ లక్ష్యం సాధించారని తెలిపారు. అలాంటి అకాడమీ వారి సహకారంతో ఆత్మకూరు నియోజకవర్గంలో యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు పొందేలా కోచింగ్ అందించేందుకు సహకారం అందిస్తామని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

భూముల చట్ట సవరణను రద్దు చేయాలి

ప్రజాశక్తి-జలదంకి

జలదంకి రైతులకు, వ్యవసాయ కార్మికులకు, దళితులకు, గిరిజనులకు, ప్రజలకు తీవ్ర నష్టం కలిగించే భూ యాజమాన్య హక్కుల చట్టం - అసైన్డ్ భూముల చట్ట సవరణను రద్దు చేయాలని ఎపి రైతుసంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, ఎపి వ్యకాసం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు మంగళవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2023 అక్టోబర్ 31న జారీ చేసిన జిఒ 512 తీసుకొచ్చిన భూ యాజమాన్య హక్కుల చట్టంలో అత్యంత ప్రమాదకరమైన నిబంధనలున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ భూములు నివాస స్థలాలు భవనాలు తదితరు అన్ని రకాల స్థిరాస్తులపై హక్కులను నిర్ధారించి టైటిల్ రిజిష్టర్‌లో నమోదు చేసి అధికారాన్ని రాజకీయ నాయకుల కనుసన్నలలో మిలిగే రెవెన్యూ శాఖకు కట్టబెట్టనున్నారని తెలిపారు. ఈ చట్టంలో సెక్షన్ 38 ప్రకారం టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, భూమి హక్కు అప్పిలేట్ ఆఫీసర్‌కు నిర్ణయాధికారం కలిగిన ఏ విషయంలోనైనా సివిల్ కోర్టులకు జోక్యం చేసుకునే అధికారం లేదన్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థ సలహా మేరకు నీతి అయోగ్ 2019లో ప్రతిపాదించిన ఈ చట్టాన్ని దేశంలో మొదటగా ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయడం కేంద్ర మోడీ ప్రభుత్వానికి రాష్ట్రంలోని జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం లొంగుబాటుకు నిదర్శనమన్నారు. భూ హక్కుల చట్టం ద్వారా రైతుల భూములను కార్పొరేట్ కంపెనీలకు అత్యంత సులభతరంగా కట్టబెట్టేందుకు కుట్రపూర్తిగా వ్యవహరించడం దుర్మార్గమని విమర్శించారు. భూ హక్కుల చట్టం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. కోర్టు కేసులలో 66శాతం భూ సంబంధ కేసులేనని అయితే వీటి పరిష్కారానికి తగినన్ని కోర్టులు, తగినంత జడ్జీలను, న్యాయ సిబ్బందిని ఏర్పాటు చేయకుండా ఇంట్లో ఎలుకలు ఉన్నాయని ఇంటిని తగులు బెట్టిన చందంగా ప్రభుత్వాలు వ్యవహరించడం తగదన్నారు. ఈ చట్టం వలన భూ సమస్యలు మరింత పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. భూ సేకరణలో పట్టా భూములతో సమానంగా అసైన్డ్ భూములకు నష్టపరిహారం ఇవ్వలేమని రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావడం అన్యాయమన్నారు. దళితులు, గిరిజనులు, పేదలకు ఈ చట్ట సవరణ తీవ్ర నష్టం తీసుకువస్తుందన్నారు. అసైన్డ్ భూముల చట్ట సవరణ ఆర్డినెన్స్ రద్దుచేసి 2013 భూ హక్కుల సేకరణ చట్టాన్ని యథావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. భూ హక్కుల చట్టం, అసైన్డ్ భూముల చట్ట సవరణ రద్దు చేయాలని కోరారు.



మాట్లాడుతున్న రైతుసంఘాల నాయకులు

కలసికట్టుగా అభివృద్ధి చేసుకుందాం..

ప్రజాశక్తి-జలదంకి

జలదంకి మండలం పాలకవర్గం సర్పంచులు ఎన్నిక జరిగి మూడు సంవత్సరాలు గడిచిపోయిందని, ఎలాంటి తారతమ్యాలు లేకుండా మండల అభివృద్ధికి అందరం పని చేశామని, అలాగే మరో రెండు సంవత్సరాలు మండల అభివృద్ధికి పాటు పడదామని జలదంకి మండల ఉపాధ్యక్షులు, వైసిపి మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి అన్నారు. మంగళవారం ఎంపిడిఒ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షులు జి వెంకట రమణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్నాయని, ఎన్నికల తర్వాత కూడా ఇప్పటి వలే ప్రజా ప్రతినిధులు అంతా మండల అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. జలదంకి ఎంపిడిఒగా బి సింగయ్య మూడు నెలలుగా పనిచేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజల మన్ననలను పొందారన్నారు. ఎన్నికలైన తరువాత మళ్లీ ఎంపిడిఒగా సింగయ్యను తీసుకొద్దామని మండలాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్దామని నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు కొందరు అధికారులు తీరుపై అసహనం వ్యక్తం చేశారు. మండల సమావేశానికి కూడా రాకుండా ఎన్ఆర్ఇజిఎస్ నిధులు మండలానికి రూ.65 లక్షలు మంజూరయ్యాయని ప్రతి పంచాయతీకి మూడు లక్షల వంతున అభివృద్ధి కోసం అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి మేకల ధనమ్మ, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, జెడ్‌పిటిసి మెదరమెట్ల శివ లీలమ్మ, వ్యవసాయ అధికారిణి బి శైలజ, ఎపిఒ శ్యామల హౌసింగ్, ఎఇ ప్రసాద్, గట్టుపల్లి పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ, డిపిఎంఒ శ్రీనివాసరావు, ఎంపిటిసిలు మహదేవరెడ్డి, చింతాబత్తిన విజయలక్ష్మి, పసుపులేటి అమరావతి, సర్పంచులు తమ్మినేని సతీష్‌బాబు, రావి ప్రసాద్ నాయుడు, గండు వెంకారెడ్డి, బోడిమల్ల కృష్ణారెడ్డి, మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





ఎంపిడిఒను సన్మానిస్తున్న సిబ్బంది, నాయకులు

ఎంపిడిఒకు సత్కారం

ప్రజాశక్తి-జలదంకి

జలదంకి మండలం ఎంపిడిఒ బి సింగయ్యను మంగళవారం ఘనంగా సత్కరించారు. మండల సర్వసభ్య సమావేశం అనంతరం ఎంపిడిఒను మండల అధ్యక్షులు జి వెంకట రమణయ్య, ఉపాధ్యక్షులు మేకల ధనమ్మ, వైసిపి మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండా రెడ్డి, జెడ్‌పిటిసి మేదరమెట్ల శివ లీలమ్మ, సొసైటీ సింగిల్ విండో అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డిలతో పాటు మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, ఇతర శాఖల అధికారులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆయన సేవలను ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. గత మూడు నెలల క్రితం ఇక్కడ బాధ్యతలు చేపట్టిన ఆయన ఎన్నికలు విధుల్లో భాగంగా చిత్తూరు జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన ఇక్కడ విధులు నిర్వహించినది కొద్దికాలమే అయినప్పటికీ రాజకీయాలకు అతీతంగా సేవలు అందించి అందరికీ దగ్గరయ్యారు. దాంతో ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు ఆయన బదిలీపై ఒకింత విచారం వ్యక్తం చేస్తూ ఆయనను ఘనంగా సత్కరించారు.



తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని ఎరువుల దుకాణాలను కావలి వ్యవసాయ శాఖ అధికారి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల దుకాణాలలో స్టాక్ రిజిస్టర్‌లను, బిల్ పుస్తకాలను తనిఖీ చేశారు. అనంతరం ఎరువుల దుకాణాల గోదాములలో ఉన్న ఎరువు బస్తాలను పరిశీలించి వాటి తూకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణం యాజమానులు రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని ఎరువులు నిల్వలో తేడాలు ఉంటే షాపు యజమాని యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎ.ఆంజనేయ నాయక్ పాల్గొన్నారు.

ఇసుక అక్రమ వసూళ్లను అరికట్టాలి

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని పడమటి కంభంపాడు ఇసుక రీచ్‌కు వెళ్లేందుకు రోడ్లు గుంతలమయంగా ఉన్నాయని, రీచ్‌లో వాహనదారుల నుండి అక్రమ వసూళ్లు చేస్తున్న మైనింగ్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని, అక్రమ వసూళ్లను అరికట్టాలని మండలం సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఇసుక రీచ్ వద్ద ఇసుక కోసం వచ్చే వాహనదారులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సిపిఎం మండల కమిటీ జిల్లా మైనింగ్ అధికారులకు, మండల రెవెన్యూ అధికారులకు తెలియజేశారు.

ఉదయగిరిలో 'మంత్రి కాకాణి' పర్యటించాలి

ప్రజాశక్తి-సీతారామపురం : ఉదయగిరి నియోజకవర్గంలోని వైసిపి కార్యకర్తలు, నాయకుల్లో మరింత ఉత్సాహాన్ని నింపి ఉదయగిరి నియోజకవర్గంలో వైసిపి జెండా ఎగురవేయడం కోసం మంత్రి హోదాలో కాకాణి గోవర్ధన్ రెడ్డి పర్యటించాలని మండల వైసిపి సీనియర్ నాయకుడు, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పి.సి.అల్లూరురాజు మంత్రిని కోరారు. ఈ సందర్భంగా అల్లూరు రాజు మాట్లాడుతూ ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్ఎగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిని గెలిపించుకునే క్రమంలో నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలు నాయకులలో నూతన ఉత్సాహాన్ని తీసుకొచ్చి వైసిపి అభ్యర్థుల విజయానికి దోహదపడేలా మంత్రి హోదాలో ఉదయగిరి నియోజకవర్గంలో పర్యటించాలని కోరామన్నారు. దానిపై మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి స్పందిస్తూ సానుకూలంగా స్పందించారని ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేసుకుందుకు వైసిపి అభ్యర్థుల విజయానికి కలిసికట్టుగా కార్యకర్తలు పనిచేయడానికి తనవంతు సహకారం ఉంటుందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున గ్రామాలలో ప్రతి ఒక్కరినీ కలిసి వైసిపి విజయానికి దోహదపడాలని సూచించారన్నారు.



కాకాణితో మాట్లాడుతున్న నాయకులు

వైసిపి సీనియర్ నాయకుడు

వేమారెడ్డి శైలేంద్ర రెడ్డి మృతి

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు పట్టణంలో వేమా రెడ్డి జానకి రామిరెడ్డి తనయుడు, వైసిపి సీనియర్ నాయకులు శైలేంద్ర రెడ్డి (54) మంగళవారం తెల్లవారు జామున మృతిచెందారు. ఈ సందర్భంగా జిల్లాలో అభిమానులు అధిక సంఖ్యలో ఆయన పార్థివదేహం వద్దకు చేరుకొని ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, ప్రజా ప్రతినిధులు, పలు రాజకీయ పార్టీ నేతలు, బంధు వర్గం అధికస్థాయిలో మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



గాంధీజీకి ఘన నివాళులు

ప్రజాశక్తి-కావలి : గాంధీజీ 76వ వర్ధంతి సందర్భంగా మంగళవారం కావలి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గాంధీజీ ఎటువంటి కుల, మత, ప్రాంత, వర్గ భేదాలు లేనటువంటి వ్యక్తి అని తెలియజేశారు. కావలి పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబు రావు, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యనిర్వాక కార్యదర్శి షేక్ మస్తాన్, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, పట్టణ పార్టీ యూనిట్ ఇన్‌ఛార్జి పోతుగంటి శ్రీకాంత్, నియోజకవర్గ ఎస్‌సిసెల్ అధ్యక్షులు దావులూరి దేవకుమార్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట రమేష్, పట్టణ రైతు విభాగం అధ్యక్షులు చిట్టాబత్తిన మాల్యాద్రి, టిడిపి ముఖ్య నాయకులు ఉప్పాల మాలకొండయ్య, వాయుగుండ్ల వెంకటేశ్వర్లు, మోడేగుంట శ్రీనివాసులు, సునీల్, కత్తి అజయ్, గొట్టిపాటి రాము, గొట్టిపాటి రత్న కుమార్, గోసు రవియాదవ్, రమేష్, వెంకటేశ్వర్లు, వేణు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : అళహరి సుధాకర్ సూచనల మేరకు గాంధీజీ వర్ధంతిని అమరవీరుల దినోత్సవంగా జనసేన కావలి టౌన్ అధ్యక్షుడు పొబ్బా సాయి, నాయకుల ఆధ్వర్యములో మంగళవారం గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పెద్దలు తోట శేషయ్య, సుధీర్, మస్తాన్, నవీన్, కష్ణయ్య, ఆలా శ్రీనాథ్, మురళి, శ్రీను, వెంకయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : వెంగళరావు నగర్‌లో శ్రీ పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాలలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గాంధీ వర్ధంతిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్ ఆధ్వర్యంలో మంగళవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ జీవిత చరిత్ర, త్యాగనిరతి దేశభక్తి ఆచరించిన విధానాలు, సత్యం అహింస మార్గాలతో సాధించిన విజయాలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు బి.శాంతకుమారి, బి.శర్వాణి, కె.ఎస్.అంజాద్ అలీ, ఐ.శ్రీనివాసులు, షేక్. సాబీరా బేగమ్, వై.రజని, కె.విజయలక్ష్మి బి.సుమనా, ఏ.వెంకటసుబ్బయ్య, వై.ఏసురత్నం, షేక్.మహబూబ్ మస్తాన్ కె.జయప్రకాష్, టి.కనకలక్ష్మి, జి.మారమ్మ, తదితరులు పాల్గొన్ని అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఘనతను తెలియజేశారు.



వ్య.కా.సం., కెవిపిఎస్ ఆధ్వర్యంలో..

ప్రజాశక్తి-కావలి రూరల్ : గాంధీజీ 76వ వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని కోర్టు సెంటర్లో ఉన్న గాంధీ విగ్రహానికి వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వ్యకాసం జిల్లా ఉపాధ్యక్షులు టి మాల్యాద్రి మాట్లాడుతూ గాంధీ వర్ధంతి సందర్భంగా మతోన్మాదానికి వ్యతిరేకంగా దేశ సమైక్యత కోసం మతసామరస్యం కోసం ఈ పరిస్థితుల్లో నివాళులర్పించడం సరైనదని తెలిపారు. కార్యక్రమంలో వ్యకాసం మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల సీతారామయ్య, ఎం.రాధాకృష్ణయ్య, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు కె.జాన్, అశోక్, రాకేష్, మాల్యాద్రి పాల్గొన్నారు.





మతోన్మాద బిజెపిని ఓడించండి.

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్:
మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఓడించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి పిలుపునిచ్చారు. మంగళవారం నెల్లూరులోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రతిపక్షాలను విడదీసి వారి ఐక్యతను దెబ్బతీసి రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందాలని బిజెపి చూస్తుందన్నారు. ఇండియా కూటమిలోని పార్టీలను నయానో భయానో లొంగ తీసుకోవాలని చూస్తుందన్నారు. అయోధ్యలో శ్రీరాముడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి మతాన్ని అడ్డుపెట్టుకొని రాబోయే ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందాలని బిజెపి చూస్తుందని విమర్శించారు. నితీష్ కుమార్‌ని ఎట్టి పరిస్థితుల్లో బిజెపి కూటమిలోకి రానివ్వమని చెప్పిన బిజెపి ఇప్పుడు వారి కూటమిలోకి లాక్కున్నారన్నారు. నితీష్ కుమార్ రాజకీయ హీనుడిగా దేశంలో ముద్ర పడిందన్నారు. నరేంద్ర మోడీ ప్రధాని అయిన తరువాత దేశంలో పూర్తిగా రాజకీయ విలువలు నశించిపోయాయన్నారు. రాష్ట్రంలో ఒక్క శాతం కూడా ఓటింగ్ లేని బిజెపి నేడు వారికి అనుకూలంగా ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ఉందని జగన్ ఆయన వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని బిజెపికి తాకట్టు పెట్టిందని విమర్శించారు. బహిరంగంగానే పవన్ కళ్యాణ్ ఆ పార్టీతో అంటగాగి ఉన్నారని చంద్రబాబు ఈ విషయంలో తన వైఖరిని తెలియజేయాలని డిమాండ్ చేశారు. బిజెపికి అనుకూలంగా టిడిపి ఉంటే సిపిఐ, సిపిఎంలు వారికి సహకరించే పరిస్థితి లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ఆ పార్టీపై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత ఉందని జగన్ ఇచ్చిన వాగ్దానాలను విస్మరించారని మద్యపానం నిషేధిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఆ మద్యంపై రుణాలు తీసుకుని భవిష్యత్తులో కూడా మధ్య నియంత్రణకు అవకాశం లేకుండా చేశారన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం పోర్టుకు జగన్ ఆదోనిలో శని గ్రహాలుగా మారారని ఎగుమతులు దిగుమ తులు పూర్తిగా తగ్గాయని కంటైనర్ టన్నులని పూర్తిగా మూసివేసే ప్రమాదం ఉందన్నారు. వీటిని తమిళనాడుకు తరలించేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. కంటైనర్ అన్నల్ని తరలించకుండా ఉండేందుకు రాజకీయ పక్షాలన్నీ ఏకమై ఒకే తాటిపైకి వచ్చి అవసరమైతే ఉద్యమాలు చేసిన కృష్ణపట్నం పోర్టు అభివద్ధికి కషి చేయాలని కోరారు. కార్యక్రమంలో దామా అంకయ్య, అరిగెల నాగేంద్ర, మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీకి ఘన నివాళులు

ప్రజాశక్తి-అనంతసాగరం
మండల కేంద్రంలోని ఎస్‌సికాలనీ ప్రాథమిక పాఠశాల, స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ భాండాగారి నారాయణరావు ఆధ్వర్యంలో గాంధీజీ 76వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దేశ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ నిర్వహించిన ముఖ్యభూమికను గురించి విద్యార్థులకు వివరించారు. గాంధీజీ చూపిన అహింసా మార్గం నడు ఆచరణ యోగ్యంగా సమాజానికి ఎంతో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మహబూబ్ బాషా, అనంతసాగరం మండల ఐఆర్‌టి నరసింహా, బాలభారతి పాల్గొన్నారు.

సర్పంచులకు నిధుల్లేవ్..



మద్దతు తెలుపుతున్న టిడిపి నాయకులు చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ
రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఇచ్చిన నిధులు రూ. 8600 కోట్లను ప్రభుత్వం దారి మళ్లించి తమ అవసరాలకు వాడుకోవడంతో సర్పంచులు ఆయా పంచాయతీల్లో విధులు లేక ప్రజలకు మౌలిక వసతులు కల్పించలేక తీవ్ర మనోవేదతో ఉన్నారని నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు.తమకు నిధులు,విధులు ఇవ్వాలని కోరుతూ గాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర సర్పంచ్ ల సంఘం,రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్ వద్ద సర్పంచ్ లు చేస్తున్న నిరాహార దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు.తదనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం గురించి గాంధీజీ కన్న కలలు నిజం చేయడం కోసం నాటి ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా గ్రామ పంచాయతీలకు అనేక అధికారాలు కల్పించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జనాభా నిష్పత్తి ప్రకారం గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు ఇచ్చే విధంగా చట్ట సవరణ చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం తలసరి గ్రాంట్ కింద పంచాయతీలకు నేరుగా నిధులు వచ్చేవన్నారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి వచ్చిన ఆర్థిక సంఘం నిధులు దారి మళ్లించడం వలన ప్రజల నుంచి ఎన్నికైన సర్పంచ్ లు గ్రామాలలో చిన్న,చిన్న పనులు కూడా చేయలేక , అభివద్ధి పడకేసిందన్నారు.నిధుల్లేక తాగునీటి, పారిశుధ్య పనులు కూడా చేయలేక,ప్రజలు అడిగే వాటికి సమాధానం చెప్పలేక సర్పంచ్ లు సతమత మవుతున్నారన్నారు. దారి మళ్లించిన నిధులు గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఈనెలలో విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధులను కూడా విద్యుత్ ఛార్జీలు పేరట రాష్ట్ర ప్రభుత్వం, పంచాయతీ ఖాతాలకు బదులు, రాష్ట్ర ప్రభుత్వ పిడి ఖాతాలకు మళ్లించామని ఉత్తర్వులు ఇచ్చిందన్నారు.గ్రామ పంచాయతీల పేరట ప్రత్యేక ఖాతాలు తెరిచినందున, ఈ దఫా అయిన ఆర్థిక సంఘం నిధులు వస్తాయనే ఉద్దేశంతో, తమ సొంత డబ్బులతో పనులు చేసిన సర్పంచ్‌లు, ఈ నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం వలన దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారన్నారు.ఓ వైపు కేంద్రం ఇచ్చిన నిధులు తీసుకొని, మరో వైపు సర్పంచ్‌లకు ఉన్న విధులను వారినుంచి లాగి గ్రామ సచివాలయాలకు, వలంటీర్లకు ఇచ్చి జగన్మోహన్ రెడ్డి సర్పంచ్‌లకు నిధులు, విధుల్లేకుండా చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శ్రీ కందముడి శివకుమార్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవిరెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, సర్పంచ్‌లు కవిత, పద్మయ్య, మురళీకష్ణ రెడ్డి, పావని, టికే శ్రీనివాస్, వెంకటేశ్వర్లు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేశారు..ఆదరించండి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ
2014 నుంచి 2019 వరకు నెల్లూరు నగరాన్ని మాజీ మంత్రి పొంగూరు నారాయణ ఎంతో అభివద్ధి చేయడంతో పాటు.. ప్రజల కష్టాలు తెలుసుకొని వారికి చేదోడుగా నిలిచారని అటువంటివారిని ఆదరిస్తే మరింత అభివృద్ధితో పాటు మరిన్ని సేవలు అందిస్తారని నారాయణ కుమార్తె షరిణి తెలిపారు. బాబుష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా. .నెల్లూరు నగరం 10వ డివిజన్ లోని ఏసీ నగర్, బిసికెసి కళ్యాణమండపం స్ట్రీట్, వెంకయ్య స్వామి టెంపుల్ తదితర ప్రాంతాల్లో తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు తిరుమలనాయుడు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లతో కలిసి మంగళవారం ఆమె పర్యటించారు. ముందుగా షరిణికి డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటికెళ్లి...నారాయణ చేసిన అభివద్ధి పనుల గురించి తెలియజేశారు. ఈ సారి ఎన్నికల్లో మా నాన్నకు అండగా నివాలని కోరారు.


ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి నారాయణ కుమార్తె

అనంతరం...నారాయణ కు మార్తె షరణి మీడియాతో మాట్లా డుతూ..ప్రతి ఒక్కరికీ సొంత ఇల్లు ఉండాలనీ ఎంతో పట్టుదలతో 47వేల ఇల్లు నిర్మించారన్నారు. మధ్యలో ఎలక్షన్ రా వడంతో... వాటిని ఇవ్వలేక పోయారని..ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని పేదల ఇవ్వకుండా మోసం చేసిందని ఆరోపించారు. అదే విధంగా నగరంలోని సీసీ రోడ్లను ఆయన హయాంలోనే వేయడం జరిగింద˘న్నారు. గత ఐదేళ్ల టీడీపీ ప్రభుత్వంలో నెల్లూరు నగరంలో ఏం అభివద్ధి జరిగిందో...ఈ ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం ఏం అభివద్ధి జరిగిందో ప్రజలందరూ ఒక సారి ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు తిరుమల నాయుడు, డివిజన్ అధ్యక్షుడు కాకర్ల వెంకటరావ్, సెక్రటరీ మేరం శ్రీనివాసులు, బూత్ కన్వీనర్లు ఎర్రా వెంకటరావ్, కోట నరేష్, వడ్డే రామారావు, కోట నరసయ్య, బీఎల్‌ఏలు కోట శ్రీనివాసులు, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల్లో ట్రైనీ కలెక్టర్ తనిఖీ

ప్రజాశక్తి-సంగం
మండలంలోని పడమటిపాలెం, సంగం సచివాలయాల్లో మంగళవారం ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ సందర్శించారు. సచివాలయంలో ఎన్‌పిఐ రిజిస్ట్రేషన్ ఏ విధంగా జరుగుతుందో పరిశీలించారు. ఈ సందర్భంగా బిఎల్‌ఒలతో సమావేశం



నిర్వహించి, ఓటర్ లిస్ట్‌పై వారికి పలు సూచనలు చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.


అవార్డును అందుకుంటున్న దృశ్యం

‘5ఎస్ ఎక్సలెన్స్’ అవార్డు ప్రదానం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు
తోటపల్లిగూడూరు, ముత్తుకూరు మండల్లాల్లోని సెంబ్ కార్ప్ ఎనర్జీ ఇండియా (ఎస్ఇఐఎల్) లిమిటెడ్ కంపెనీని అత్యంత ప్రతిష్టాత్మక 5ఎస్ ఎక్సలెన్స్ అవార్డు వరించింది. ఇటీవల నాగపూర్ లో జరిగిన 37వ జాతీయ సదస్సులో క్వాలిటీ సర్కిల్ ఫోరమ్ ఆఫ్ ఇండియా (క్యూసిఎఫ్ఐ) మంగళవారం ఈ అవార్డును ఎస్ఇఐఎల్ ఎనర్జీకి అందజేసింది. వ్యర్థాలను తగ్గించి, సామర్థ్యా న్ని పెంచి, ఉత్పాదక, వ్యవస్థీకత కార్యాలయాన్ని సష్టించడం, నిర్వహణ లక్ష్యంగా ఐదు-దశ ల పద్ధతిని విజయవంతంగా అమలు చేయడం ద్వారా తయారీ, సేవా పరిశ్రమల కోసం కాన్ఫె డరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) 2016లో నేషనల్ ఎక్సలెన్స్ అవార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభించిం ది. దేశంలో అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థల్లో ఒకటైన ఎ స్ఇఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఈ 5 ఎస్ ఎక్సలెన్స్ అవార్డును దక్కించుకోవడం విశేషం. కార్యస్థలంలో సురక్షితమైన పని వాతావర ణాన్ని కల్పించేందుకు అవసరమైన 5ఎస్ విధానాన్ని సమర్థవం తంగా అమలు చేసే ఒక కైజెన్ ప్రదర్శనకుగాను ఎస్ఇఐఎల్ ఎనర్జీకి ఈ అవార్డు వచ్చింది. కంపెనీ తరపున ఈ అవార్డును హెచ్ఎస్ఇ టీమ్ అందుకుంది. ఈ సందర్భం గా టీమ్‌ను కంపెనీ సీఈఓ రాఘవ్ త్రివేది ప్రత్యేకంగా అభినందించారు.

ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కొడవలూరు
ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మతి చెందారని ఎఎస్ఐ గంధం ప్రసాద్ తెలిపారు. నార్తు రాజుపాలెంకు చెందిన షేక్ వుుజా ఉద్దీన్ (34) యల్లాయపాలెం చెందిన షేక్ జాఫర్(65)లు ఆదివారం రాత్రి బైక్ పై వెళుతూ టపాతోపు వద్ద అదుపుతప్పి గుంతలోకి



దూసుకెళ్లింది. బైక్ నడుపుతున్న ముజా ఉద్దీన్ ఆసుపత్రికి తరలించేలోపే మతి చెందాడు. జాపర్‌ను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం తెల్సిందే. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జాఫర్(65) సోమవారం రాత్రి మతి చెందినట్లు ఎఎస్ఐ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.


బాధిత కుటుంఆన్ని పరామర్శిస్తున్న ఎంఎల్ఎ కోటంరెడ్డి

టిడిపి కార్యకర్త కుటుంబానికి ఎంఎల్ఎ కోటంరెడ్డి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్
నెల్లూరు నగరంలో జరిగిన ‘రా కదలిరా’ బహిరంగ సభకు హాజరై తిరుగు ప్రయాణంలో నెల్లూరు దొడ్ల డైరీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పాత వెల్లంటికి చెందిన జువ్వల శీనయ్య మతి చెందడంతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మంగళవారం బాధిత కుటుంబం వద్దకు వెళ్లి ఓదార్చారు. వారికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. తన వంతు తక్షణ సహాయంగా 10 లక్షల ఆర్థిక సహాయాన్ని ఆయన ప్రకటించారు.బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మతుడు జువ్వల నరసయ్య కుమారుడు జువ్వల చందు ఉన్నత చదువు చదివే వరకు పూర్తిస్థాయిలో సహాయం చేస్తామన్నారు. గాయాలు పాలైన ఇద్దరికి రూ.50వేలు చొప్పున, మరో ఆరుగురికి పదివేల లెక్కన ఆర్థిక సహాయం ప్రకటించారు. కార్యక్రమంలో జన్ని రమణయ్య, జలదంకి సుధాకర్, యువనేత దాట్ల చక్రవర్ధన్ రెడ్డి పలువురు స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.